**విలేకరులు కావలెను**

తెలుగు రాష్ట్రాలలో ప్రజా ఆదరణ పొందుతున్న ప్రజా ముద్ర న్యూస్ ఛానల్ మరియు పత్రిక నందు పనిచేయుటకు అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు మరియు మండలాలు వారీగా రిపోర్టర్స్ (విలేకర్లు) కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి

95738 00809



ప్రజా ముద్ర

తెలుగు డిజిటల్ దినపత్రిక

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం!

PRAJA MUDRA NEWS

Follow /

సంపుటి: 01 సంచిక: 325 సంపాదకులు కె. నరేష్ కుమార్ 26 సోమవారం జులై 2026 పేజీలు: 8 వెల: రూ. 3/-

Published from , Nizamabad, Hyderabad, Rangareddy, Warangal, Medak, Mahabub Nagar, Mahabubabad, Khammam, Karimnagar, Nalgonda, Adilabad


# చట్టసభల్లో 'యువ పర్వం' రావాలి



**21 ఏళ్లకే కలెక్టర్లు అయినప్పుడు... చట్టసభలకు ఎందుకు కాకూడదు?**

**పోటీ వయోపరిమితి తగ్గింపుపై త్వరలోనే అసెంబ్లీలో తీర్మానం**

**'జై జవాన్, జై కిసాన్' తరహాలోనే ఇకపై 'జై యువ' నినాదం**

**దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే.. ఢిల్లీ పీఠాన్ని కదిలించిన యువశక్తి**

**సీఎం రేవంత్ రెడ్డి**

**నీట్ బాధితులకు న్యాయం చేయాలని, విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్**

హైదరాబాద్ జులై 26:దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారిని రాజకీయ వ్యవస్థలో భాగస్వాములను చేసినప్పుడే భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ 'బోధి పెవిలియన్'లో ఏర్పాటు చేసిన జాతీయ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'జై జవాన్, జై కిసాన్' తో పాటు ఇకపై 'జై యువ' నినాదంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**పోటీ చేసే వయోపరిమితి తగ్గించాలి**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 21 ఏళ్లకే యువత ఐఏఎస్, ఐపీఎస్‌లుగా, ఫార్చ్యూన్-500 కంపెనీల సీఈఓలుగా అద్భుతాలు సృష్టిస్తున్నారని, అలాంటి వారిని దేశ రాజకీయాల్లోకి ఎందుకు రానివ్వకూడదని సీఎం ప్రశ్నించారు. మారిన కాలానికి అనుగుణంగా చట్టాల్లోనూ మార్పులు రావాలన్నారు.

చట్టసభల్లో పోటీ చేసే కనీస వయోపరిమితిని అసెంబ్లీ, లోక్‌సభలకు 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాలి. శాసన మండలి, రాజ్యసభలకు 30 నుంచి 25 ఏళ్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. దీనిపై రాబోయే తెలంగాణ అసెంబ్లీ, మండలి సమావేశాల్లో సమగ్ర తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని స్పష్టం చేశారు.

**యువశక్తి ముందు తలవంచక తప్పదు**

దేశంలో యువత తిరుగుబాటు చేస్తే ఏ ప్రభుత్వమూ నిలవలేదనడానికి ఇటీవలి ఘటనలే నిదర్శనమని రేవంత్ రెడ్డి అన్నారు. నీట్, సీబీఎస్ఈ వంటి జాతీయ స్థాయి పరీక్షలను సమర్థంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పరీక్ష రాసిన విద్యార్థులు విఫలం కాలేదని, కేంద్ర వైఫల్యాల

మిగతా 2లో

భాగ్యనగరం నుంచి బెజవాడకు చేరిన

# బోనాల శోభ!

**డప్పు చప్పుళ్లు.. పోతురాజుల నృత్యాలతో మారుమోగిన ఇంద్రకీలాద్రి!**

**17 ఏళ్లుగా వీడని అనుబంధం..**

**దుర్గమ్మకు బంగారు నివేదన!**

**పాతబస్తీ వీధుల్లో తెలంగాణ సంస్కృతి సంబరం!**



**విజయవాడ జులై 26:**విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఆషాడ మాస ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. హైదరాబాద్ మహాకాళి జాతర వైభవం బెజవాడకు చేరింది. తెలంగాణ నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బెజవాడ కనకదుర్గమ్మకు 'బంగారు బోనం' సమర్పించారు. గడచిన 17 ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీని భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల కమిటీ ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా నిర్వహించింది.

**పాతబస్తీ జమ్మిదొడ్డి నుంచి మొదలైన భక్తితరంగం**

తెలంగాణ నుంచి వచ్చిన సుమారు రెండు వేల మంది భక్తులు విజయవాడ పాతబస్తీలోని జమ్మిదొడ్డి వద్ద ఉత్సవాన్ని ప్రారంభించారు. దుర్గగుడి అర్చకుల సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, బ్రాహ్మణ వీధి మీదుగా ఇంద్రకీలాద్రి వరకు భారీ ఊరేగింపు సాగింది. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలు, పోతురాజుల విన్యాసాలు మరియు బేతాళ నృత్యాలు స్థానికులను, భక్తులను తీవ్రంగా ఆకట్టుకున్నాయి.

**ప్రజా సంక్షేమం, సమృద్ధియే ధ్యేయం**

కొండపైకి చేరుకున్న భక్తులకు దుర్గగుడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలతో రెండు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఉమ్మడి దేవాలయాల కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

మిగతా 2లో



## అవినీతి రాజకీయాలపై విరక్తి!

**2028 ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్న సిద్ధరామయ్య**

**ప్రత్యక్ష ఎన్నికలకు గుడ్‌బై చెప్పిన కర్ణాటక మాజీ సీఎం!**

**వరుణ ప్రజలు కోరినా పోటీ చేసేది లేదు: సిద్ధరామయ్య వెల్లడి**

కర్ణాటక రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంచలన ప్రకటన చేశారు. 2028లో జరగబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని వెల్లడించారు.

2

# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా..



**టాస్క్‌ఫోర్స్ నివేదికే ప్రామాణికం**

**విశ్వసనీయత పెంచేందుకు సరికొత్త యాక్షన్ ప్లాన్!**

**త్వరలోనే కొత్త పరీక్షా సంస్కరణలు అమలు**

**దేశవ్యాప్త నిరసనల వేళ.. ప్రధాని మోదీ వరుస వీడియో సందేశాలు!**

**నిందితులపై కఠిన శిక్షలు ఖాయం: ప్రధాని స్పష్టీకరణ**

దేశంలో పరీక్షల నిర్వహణ వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం సాంకేతిక రంగ నిపుణులు, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని అధ్యక్షతన ఒక హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆదివారం సాయంత్రం తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా విడుదల చేసిన ప్రత్యేక వీడియో సందేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

2

# రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

**జూరాలకు మొదలైన కృష్ణమ్మ వరద!**

**నేడు, రేపు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం**

**హైదరాబాద్‌లో రాత్రంతా వాన.. నిజామాబాద్, జహీరాబాద్‌లలో జలమయమైన రహదారులు**

**ఈ ఏడాది తొలిసారిగా జూరాలా జలాశయానికి 22,600 క్యూసెక్కుల ఇన్-ఫ్లో**



హైదరాబాద్:జులై 26 తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆదివారం రాత్రి నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. రానున్న రెండు రోజుల పాటు కూడా రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

**మహానగరంలో రాత్రంతా ఎడతెరిపి లేని వాన**

హైదరాబాద్ మహానగరంలో ఆదివారం రాత్రి నుంచి నాన్‌స్టాప్‌గా వాన పడింది. దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, సికింద్రాబాద్, ఉప్పల్, తార్నాక, అమీర్‌పేట్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్ తదితర ప్రాంతాల్లో మోస్తరు

మిగతా 2లో



## విద్యాశాఖ అదనపు బాధ్యతల్లో ప్రహ్లాద్ జోషి

**ప్రధాని మోదీకి ధన్యవాదాలు!**

**'నీట్' వివాదం వేళ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కొత్త నియామకం**

**నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ శక్తివంచన లేకుండా పనిచేస్తానని వెల్లడి**

కేంద్ర విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టినట్లు ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని స్పష్టం చేశారు. ఎంతో వినయంతో ఈ గురుతర బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటిస్తూ, తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

2

# దేశంలో భారీ వర్షాల బీభత్సం

**బంగాళాఖాతంలో వాయుగుండం... ఒడిశాకు రెడ్ అలర్ట్, హిమాచల్‌లో 15 మంది మృతి**

**వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం; పరదీప్-సాగర్ దీవుల మధ్య నేడు తీరం దాటే అవకాశం**

**ఒడిశాలోని 6 జిల్లాలకు రెడ్ అలర్ట్... మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక**



2

నైరుతి రుతుపవనాలకు తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పులతో దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర ఒడిశా-బెంగాల్ తీర ప్రాంతాలను ఆనుకుని ఏర్పడిన అల్పపీడనం శనివారం నాటికి బలపడి వాయుగుండంగా మారింది. ఇది రానున్న 24 గంటల్లో మరింత తీవ్రమై తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు

# వైఎస్ షర్మిలకు శస్త్రచికిత్స

**'నేను క్షేమం.. త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తా'**

**శస్త్రచికిత్స విజయవంతం.. 'ఎక్స్' వేదికగా ఆందోళనకు తెరదించిన ఏపీసీసీ అధ్యక్షురాలు**

**'నీట్' నిరసనల్లో ఆమె గైర్హాజరుకు సర్జరీయే కారణమని స్పష్టత**

**కాంగ్రెస్ శ్రేణుల్లో చిగురించిన ఉపశమనం..**

**త్వరలోనే మళ్లీ పొలిటికల్ జోష్**



2

## చట్టసభల్లో 'యువ పర్వం' రావాలి

వల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు వీధుల్లోకి వచ్చి పోరాడి కేంద్రాన్ని ఏ విధంగా దిగొచ్చేలా చేశారో, ఇప్పుడు విద్యావ్యవస్థలోని లోపాలపై పోరాడి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు యువత కారణమయ్యారని గుర్తుచేశారు.

కేంద్రానికి డిమాండ్లు

నీట్ పేపర్ లీకేజీ ఉదంతంలో బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, నష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్రం తక్షణమే ఆర్థిక సాయం అందించాలి.

ఆందోళనల సమయంలో విద్యార్థులపై నమోదు చేసిన అన్ని కేసులను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి.

జాతీయ పరీక్షల నిర్వహణలో వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ యువతకు క్షమాపణ చెప్పాలి.

అంతేకాకుండా పార్లమెంట్ రాబోయే సమావేశాల్లో నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు, మహిళా రిజర్వేషన్లు మరియు పోటీ చేసే వయోపరిమితి తగ్గింపుపై సుదీర్ఘ చర్చ జరగాలని, అవసరమైతే దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ని వేసి అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

నుంచి భారీ వర్షం నమోదు కాగా, రహదారులపైకి వరద నీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

జిల్లాల్లో ముంచెత్తిన వానలు: జలమయమైన రోడ్లు

సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం దంచికొట్టింది. ప్రధాన రహదారులు, ఓవర్ బ్రిడ్జి చౌరస్తా, బాగారెడ్డి విగ్రహం కూడలి చెరువులను తలపించాయి.

నిజామాబాద్ జిల్లా: గంటపాటు కురిసిన ధాటికి నిజామాబాద్ నగరంతో పాటు డిచ్‌పల్లి, ధర్పల్లి, ఇందల్ వాయి, బోధన్, నవీపేట, రెంజల్, సాలూర మండలాల్లో భారీ వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

జూరాలకు కృష్ణమ్మ పరవళ్లు

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జూరాల జలాశయానికి ఈ ఏడాది మొదటిసారిగా వరద ప్రవాహం ప్రారంభమైంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి జులై చివర్లో ఆలస్యంగా వరద రావడం గమనార్హం.

ప్రస్తుతం జూర ప్రాజెక్టులోకి 22,600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. (పూర్తి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 5.897 టీఎంసీలు నిల్వ ఉంది).

ఎగువన ఉన్న ఆలమట్టి ప్రాజెక్టు నుంచి దిగువకు 35 వేల క్యూసెక్కులు, నారాయణపూర్ 10 గేట్లు ఎత్తి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ఇదే ప్రవాహం కొనసాగితే మరో మూడు రోజుల్లో జూరాల వద్ద జల విద్యుదుత్పత్తి ప్రారంభించి, దిగువకు నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యాశాఖ అదనపు బాధ్యతల్లో ప్రహ్లాద్ జోషి..

**న్యూఢిల్లీ జులై 26**:కేంద్ర విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టినట్లు ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని స్పష్టం చేశారు. ఎంతో వినయంతో ఈ గురుతర బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటిస్తూ, తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రపతి ఉత్తర్వులు.. నేటి నుంచే బాధ్యతలు

దేశంలో నీట్ (చీజుజు) పేపర్ లీకేజీ వ్యవహారంపై ఆందోళనలు తీవ్రమైన నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, ఇవాళ్టి నుంచే విద్యాశాఖ అదనపు బాధ్యతలను కూడా పర్యవేక్షించనున్నారు.

కర్ణాటకకు చెందిన సీనియర్ నేత

కర్ణాటకలోని ధార్వాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి, కేంద్రంలో అత్యంత కీలకమైన నేతల్లో ఒకరిగా ఉన్నారు. నీట్ వివాదం మరియు పరీక్షల నిర్వహణపై తీవ్రమైన చర్చ జరుగుతున్న వేళ, విద్యాశాఖ బాధ్యతలను ఆయన చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రాష్ట్రంలో మళ్లీ కరోనా అలజడి..

**అమరావతి జులై 26**:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా క్రమంగా కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరించింది. తాజాగా శనివారం ఒక్కరోజే కొత్తగా 10 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య 49కి చేరినట్లు ఆరోగ్యశాఖ అధికారికంగా వెల్లడించింది.

జిల్లాల వారీగా కొత్త కేసుల వివరాలు

శనివారం నమోదైన 10 కేసుల్లో అత్యధికంగా గుంటూరు జిల్లాలో ముగ్గురు కోవిడ్ బారిన పడ్డారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరికి వైరస్ నిర్ధారణ కాగా.. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, తిరుపతి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కొత్త కేసులు వెలుగుచూశాయి. కేసుల గుర్తింపు పెరగడంతో ఆయా జిల్లాల యంత్రాంగం తక్షణమే స్పందించి అనుమానిత లక్షణాలు ఉన్నవారికి వేగవంతంగా పరీక్షలు నిర్వహిస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 302 మందికి కోవిడ్ నిర్ధారణ పరీక్షలు పూర్తి చేశారు.

14 జిల్లాల్లో విస్తరించిన వైరస్.. 16 మంది ఆసుపత్రుల్లో చికిత్స

వైద్య ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14 జిల్లాల్లో కరోనా కేసులు నమోదయ్యాయి.

అత్యధిక కేసులు: తూర్పుగోదావరి (11), గుంటూరు (9), వైఎస్సార్ కడప (8), విశాఖపట్నం (5), ఎన్టీఆర్ జిల్లా (3).

ఇతర జిల్లాలు: కాకినాడ, ఏలూరు, బాపట్ల, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రెండేసి కేసులు ఉండగా.. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కృష్ణా, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు ఉన్నాయి.

ప్రస్తుతం నమోదైన బాధితుల్లో 16 మంది వివిధ ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతుండగా, మరో 24 మంది హోం ఐసోలేషన్‌లో ఉంటూ వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడుతున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కోవిడ్‌తో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ముందస్తు ఏర్పాట్లు

కేసుల పెరుగుదల నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పూర్తిస్థాయిలో అలర్ట్ అయింది. సెకండరీ హెల్త్, డీఎంఈ పరిధిలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లోనూ ముందస్తు చర్యలు చేపట్టింది. బాధితుల కోసం ప్రత్యేక ఐసోలేషన్ పడకలు, టెస్టింగ్ కిట్లు, ఆక్సిజన్ పరికరాలు మరియు అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచినట్లు వైద్యాధికారులు తెలిపారు. ప్రజలు భయాందోళన చెందకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా..

న్యూఢిల్లీ జులై 26:దేశంలో పరీక్షల నిర్వహణ వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం సాంకేతిక రంగ నిపుణులు, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని అధ్యక్షతన ఒక హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆదివారం సాయంత్రం తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా విడుదల చేసిన ప్రత్యేక వీడియో సందేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

**భవిష్యత్ తరాల కోసమే ఈ నిర్ణయం: ప్రధాని మోదీ**

దేశ యువత, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ప్రధాని తెలిపారు. "మన పరీక్షల నిర్వహణ వ్యవస్థ పూర్తి పారదర్శకంగా ఉండాలి. ఇందుకోసం సాంకేతికతను అత్యున్నత స్థాయిలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. నందన్ నీలేకని నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ పరీక్షల నిర్వహణలో తీసుకురావాల్సిన సమూల మార్పులపై దృష్టి పెడుతుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా త్వరితగతిన చర్యలు తీసుకుంటాం" అని ప్రధాని స్పష్టం చేశారు.

**'నీట్' వివాదం.. విద్యాశాఖ మంత్రి రాజీనామా**

ఇటీవల నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. జబ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలు, లాఠీఛార్జ్ ఘటనలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడం, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించింది. జబ్రూ నేతలతో జరిపిన చర్చల అనంతరం, వారి డిమాండ్ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ ఏకంగా మూడు వీడియో సందేశాలను విడుదల చేస్తూ, లీకేజీలకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## అవినీతి రాజకీయాలపై సిద్ధరామయ్య విరక్తి!

బెంగళూరు జులై 26:కర్ణాటక రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంచలన ప్రకటన చేశారు. 2028లో జరగబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని వెల్లడించారు. పెరిగిపోతున్న అవినీతి రాజకీయాలతో పాటు తన వయసు, ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మాండ్య జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయాల్లో ఉంటా.. ప్రజల కోసం పోరాడతా!**

"ప్రస్తుతం రాజకీయ రంగం తీవ్రంగా అవినీతిమయంగా మారింది. అందువల్లే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నాను. నా సొంత నియోజకవర్గమైన 'వరుణ' ప్రజలు నన్ను మళ్లీ పోటీ చేయాలని కోరుతున్నారు. కానీ నేను ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నాను. అయినప్పటికీ నేను రాజకీయాల్లోనే కొనసాగుతాను. ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల సమస్యలపై నిరంతరం నా గళాన్ని విప్పుతాను" అని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఆయన తన సోషల్ మీడియా ఖాతా ద్వారా కూడా ధ్రువీకరించారు.

**50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం**

ప్రస్తుతం 79 ఏళ్ల వయసున్న సిద్ధరామయ్య 1978లో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ తరఫున సీఎంగా సేవలందించిన ఆయన ఇటీవల తన పదవికి రాజీనామా చేయగా, డీకే శివకుమార్ నూతన సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. 2028 నాటికి సిద్ధరామయ్య రాజకీయ జీవితం 50 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు ఆయన వయసు 82 ఏళ్లకు చేరుకుంటుంది. అర శతాబ్ద కాలంగా కర్ణాటక రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సిద్ధరామయ్య నిర్ణయం ఇప్పుడు పడోసి రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

## వైఎస్ షర్మిలకు శస్త్రచికిత్స



అమరావతి జులై 26:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పొత్తికడుపుకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బెడ్‌పై ఆమె చికిత్స పొందుతున్న ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడం, రాజకీయాల్లో ఆమె ప్రత్యక్షంగా కనిపించకపోవడంతో పార్టీ శ్రేణుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో తన ఆరోగ్య పరిస్థితిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ షర్మిల స్వయంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పష్టత ఇచ్చారు.

**ఆందోళన చెందవద్దు.. వేగంగా కోలుకుంటున్నా!**

తన ఆరోగ్యం గురించి షర్మిల స్పందిస్తూ.. "ఇటీవల నాకు పొత్తికడుపుకు సంబంధించిన ఒక సాధారణ ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం నేను బాగున్నాను, చాలా వేగంగా కోలుకుంటున్నాను. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ కష్టసమయంలో నా కోసం ప్రార్థనలు చేసిన వారికి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు ఎంతో బలాన్నిచ్చాయి" అని పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు.

**విరామానికి వీడిన చిక్కుముడి**

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి షర్మిల రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత చురుగ్గా వ్యవహరిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా ఆమె ప్రత్యక్ష రాజకీయ కార్యక్రమాల్లో కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశమైంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'నీట్' పేపర్ లీక్ వ్యవహారంపై నిరసనలు జరుగుతున్న సమయంలోనూ ఆమె మైదానంలోకి రాకపోవడంపై ప్రశ్నలు వెల్లువెత్తాయి. అయితే ఆ సమయంలోనూ ఆమె సామాజిక మాధ్యమాల ద్వారా స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా ఆమెకు శస్త్రచికిత్స జరిగిందని తేలడంతో, ఆ విరామానికి అసలు కారణం స్పష్టమైంది.

**త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలోకి..**

షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తర్వాతే రాష్ట్రంలో పార్టీకి కొత్త ఊపిరి వచ్చిందని, కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆమె వేగంగా కోలుకుంటుండటంతో, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి, రాజకీయ పోరాటాల్లోకి వస్తారని పార్టీ నాయకులు, అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# దేశంలో భారీ వర్షాల బీభత్సం

ఒడిశా జులై 26: నైరుతి రుతుపవనాలకు తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పులతో దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.వాయవ్య బంగాళాఖాతం, ఉత్తర ఒడిశా–బెంగాల్ తీర ప్రాంతాలను ఆనుకుని ఏర్పడిన అల్పపీడనం శనివారం నాటికి బలపడి వాయుగుండంగా మారింది. ఇది రానున్న 24 గంటల్లో మరింత తీవ్రమై తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ తీవ్ర వాయుగుండం ప్రతికూల ప్రభావం దృష్ట్యా ఒడిశాలోని కటక్, జగత్‌సింగ్‌పూర్, కేంద్రపారా, జాజ్‌పూర్, ఢెంకనాల్, అంగుల్ జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు ప్రకటించారు.

**పరదీప్ – సాగర్ దీవుల మధ్య నేడు తీరం దాటే అవకాశం**

భువనేశ్వర్ ఐఎండీ డైరెక్టర్ మనోరమా మహంతి తెలిపిన వివరాల ప్రకారం... ప్రస్తుతం ఏర్పడిన వాయుగుండం వాయవ్య దిశగా పయనిస్తోంది. జులై 27న పరదీప్ – సాగర్ దీవుల మధ్య ఇది తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు.

ముందస్తు జాగ్రత్తలు: లోతట్టు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉండటంతో పాటు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు.సముద్రం అల్లకల్లోలంగా మారనున్నందున ఒడిశా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాబోయే నాలుగు రోజుల పాటు మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లకూడదని స్పష్టం చేశారు.

**హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల బీభత్సం**

మరోవైపు ఉత్తరాదిన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితులు తీవ్రంగా మారాయి. జూన్ 30 నుంచి జులై 26 వరకు వర్ష సంబంధిత ఘటనలు, కొండచరియలు విరిగిపడటం వల్ల దాదాపు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.మృతుల్లో 13 మంది లాహౌల్–స్పితి జిల్లాకు చెందినవారు కాగా, చంబా జిల్లాలో ఒకరు, కాంగ్రా జిల్లా ఆకస్మిక వరదల్లో మరొకరు మృతి చెందారు. ప్రధాన రహదారులు మూతపడటంతో పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, విద్యుత్ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.విపత్తు ప్రతిస్పందన బృందాలు, రహదారి నిర్వహణ సంస్థలు రంగంలోకి దిగి శిథిలాలను తొలగించడం, పునరావాస చర్యలు చేపట్టడంలో నిమగ్నమయ్యాయి.రానున్న రోజుల్లో రుతుపవనాల ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉన్నందున, వర్ష ప్రభావిత ప్రాంతాల ప్రజలు మరియు ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అసోం తదితర ఈశాన్య రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కొనసాగుతున్నాయి.

# రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తో బై దేశీ ప్రతినిధుల భేటీ



,నెల్లూరు, జూలై 26 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్య సాధనలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదించిన ప్రాసెసింగ్ ఌ ప్యాకేజింగ్ సెంటర్ల ఏర్పాటుపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో బై దేశీ ప్రతినిధులు, మెప్మా అధికారులు ఆదివారం సమావేశమయ్యారు. నెల్లూరు నగరం,చింతారెడ్డి పాలెం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కమీషనర్ నందన్ ,మెప్మా నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. కిరణ్ కుమార్, మెప్మా అధికారులు ఎల్‌హెచ్ బి. సుధాకర్, ఐబీ అంకయ్య, ఏఓ సుధాకర్, టీఈ (మార్కెటింగ్) కాంతయ్యతో పాటు బై దేశీ ప్రతినిధులు హర్ష రెడ్డి, కార్తీక్ పత్తిపాటి, షణ్మిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా బై దేశీ ప్రతినిధులు మాట్లాడుతూ.... ఎస్ హెచ్ జి మహిళలు కేవలం ఉత్పత్తులు తయారు చేయడానికే పరిమితం కాకుండా ప్రాసెసింగ్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, మార్కెట్ లింకేజీల ద్వారా స్వయం ఉపాధి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ఈ నమూనాను రూపొందించినట్లు మంత్రికి వివరించారు. స్వయం బ్రాండ్ కింద నాణ్యమైన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా మార్కెట్ చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం, రైతులకు మెరుగైన ధరలు, స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించవచ్చని తెలిపారు.పైలట్ ప్రాజెక్టుగా నెల్లూరు, గుంటూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రాసెసింగ్ ఌ ప్యాకేజింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే కార్యాచరణను కూడా మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు మహిళా సాధికారత, స్థానిక ఉపాధి కల్పన, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల ప్రోత్సాహం, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడటంతో పాటు "ఆత్మనిర్భర్ ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు బలమైన మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రతిపాదనలోని అంశాలను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆసక్తిగా పరిశీలించి, ఎస్ హెచ్ జి మహిళల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్న ఈ నమూనాపై అధికారులతో సానుకూలంగా చర్చించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఇటువంటి వినూత్న కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశం రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారత, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి, అలాగే "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త" లక్ష్య సాధన దిశగా కీలక ముందడుగుగా నిలిచిందని అధికారులు తెలిపారు.

ప్రజా ముద్ర

సోమవారం 27-07-2026

# జీఎంఆర్ బలిజ కుల ఉచిత వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన

## -- సుమారు 150 మంది రిజిస్ట్రేషన్లు



తాడిపత్రి,:తాడిపత్రి పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించిన జీఎంఆర్ బలిజ కుల ఉచిత వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన లభించిందని తాడిపత్రి బలిజ సంఘం అధ్యక్షుడు మాసూల్ ప్రసాద్ తెలిపారు.తాడిపత్రి బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వివాహ పరిచయ వేదికకు తాడిపత్రితో పాటు యాడికి, రాయలచెరువు, గుత్తి, గుంతకల్, నార్పల, కడప జిల్లా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వధూవరులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. వివాహం కోసం తమ బయోడేటాలను నిర్వాహకులకు అందజేసి నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జీఎంఆర్ బలిజ కుల ఉచిత వివాహ పరిచయ వేదిక వ్యవస్థాపకుడు వెంకటరమణను తాడిపత్రి బలిజ సంఘం అధ్యక్షుడు మాసూల్ ప్రసాద్, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం సుమారు 150 మంది వివాహ పరిచయ వేదికలో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎంఆర్ బలిజ కుల వ్యవస్థాపకుడు వెంకటరమణ, బలిజ సంఘం గౌరవ సలహాదారుడు మాదాసు పెద్దమల్లేశు , విజయ బార్ బాబు, ఆకుల మల్లికార్జున, మాదాసు మల్లేష్, చల్లా కృష్ణయ్య, చిక్యాల సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పగడాల జయకృష్ణ ప్రసాద్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో ఉద్రిక్తత..

తాడిపత్రి, తాడిపత్రి పట్టణంలో ఆదివారం వైసీపీ, టీడీపీ నాయకుల కార్యక్రమాలు ఒకే ప్రాంతంలో జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచారు.టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తన అనుచరుడు, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున మోకాలి శస్త్రచికిత్స అనంతరం పరామర్శించేందుకు ఆయన ఇంటికి వెళ్లేందుకు అనుచరులతో కలిసి బయలుదేరారు. ఇదే సమయంలో మల్లికార్జున నివాసానికి సమీపంలోని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసంలో వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఈ నెల 28న జరగనున్న రాష్ట్ర వైసీపీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కేతిరెడ్డి పెద్దారెడ్డి విడుదల చేశారు. రెండు రాజకీయ వర్గాల కార్యక్రమాలు ఒకే ప్రాంతంలో జరుగుతుండటంతో ఉదయం నుంచే పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.వైసీపీ సమావేశం ముగిసిన వెంటనే కార్యకర్తలను అక్కడి నుంచి పంపించిన అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి తన అనుచరులతో మల్లికార్జున ఇంటికి వెళ్లేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇరువర్గాల కార్యకర్తలు ఎదురుపడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో ఎలాంటి అవాంఛనీయఘటనలు చోటుచేసుకోలేదు.ఆదివారం కావడంతో అదే ప్రాంతంలోని చర్చికి ప్రార్థనలకు వచ్చిన భక్తులు, కాలనీవాసులు కొద్దిసేపు ఆందోళనకు గురయ్యారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత సాధారణ పరిస్థితులు నెలకొనడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



# ఉచిత టెట్ ఫ్రీ మాక్ టెస్ట్‌కు విశేష స్పందన



తాడిపత్రి,: తాడిపత్రి పట్టణంలోని విజయనగర్ కాలనీ, కేజీఎన్ స్కూల్ ఎదురుగా ఉన్న సనా అండ్ కృషి ఎడ్యుకేషనల్ హబ్‌లో, సనా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఏపీ టెట్ ఇంగ్లీష్ మాక్ టెస్ట్‌కు విశేష స్పందన లభించింది. తాడిపత్రి మరియు పరిసర ప్రాంతాల నుంచి టెట్ అభ్యర్థులు, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్ష రాశారు.పరీక్ష అనంతరం ప్రతి ప్రశ్నకు పూర్తి పేపర్ వివరణ నిర్వహించారు. ఇంగ్లీష్ గ్రామర్, ప్రీవియస్ ఇయర్ ప్రశ్నల విశ్లేషణ, సరైన సమాధానాలు, పరీక్షా వ్యూహాలు, సమయ నిర్వహణ వంటి అంశాలపై అధ్యాపకులు సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు తమ బలహీనతలను గుర్తించి, రాబోయే ఏపీ టెట్ పరీక్షకు మరింత సమర్థంగా సిద్ధమయ్యే అవకాశాన్ని పొందారు.ఈ సందర్భంగా సనా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డా. టి.ఎస్.ఎం. బాషా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల టెట్ అభ్యర్థులు మరియు ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణను పూర్తిగా ఉచితంగా అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కృషి పబ్లికేషన్స్ అధినేత నాగ మునీంద్ర రెడ్డి మాట్లాడుతూ, అభ్యర్థులకు ఉత్తమ అధ్యయన సామగ్రి, నాణ్యమైన బోధన, క్రమం తప్పని మాక్ టెస్ట్‌లు, పూర్తి పేపర్ విశ్లేషణ ద్వారా విజయానికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నామని చెప్పారు.ప్రతి ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉచిత టెట్ తరగతులు అనంతరం సబ్జెక్ట్‌వారీ బోధన, వారాంత మాక్ టెస్ట్‌లు, పూర్తి పేపర్ వివరణ, డౌట్ క్లియరింగ్ సెషన్లు, ప్రీవియస్ ఇయర్ ప్రశ్నల విశ్లేషణ, ప్రత్యేక పరీక్షా వ్యూహాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు

# ఎర్రయ్యగారిపల్లిలో భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

## శ్రీ నల్లగుట్ట చెన్న రాయప్ప స్వామికి విశేష పూజలు



గోరంట్ల, :గోరంట్ల మండలం లోని ఎర్రయ్యగారిపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ నల్లగుట్ట చెన్రాయప్ప స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, పూజారులు స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు.అనంతరం స్వామివారిని సుందరమైన పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక దర్శనానికి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించు కున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

గ్రామ భజన బృందం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది తొలి ఏకాదశిని ఇదే విధంగా ఘనంగా నిర్వహిస్తూ గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ పూజారులు, గ్రామ భజన బృందం సభ్యులు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రూపొందించిన క్యూ ఆర్ కోడ్‌ను ప్రజలు తప్పనిసరిగా వినియోగించాలి

కడప/వల్లూరు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందిస్తున్న సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించాలని వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి కోరారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు ప్రజల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తహసీల్దార్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సమావేశాలకు హాజరయ్యే వల్లూరు మండల పరిధిలోని ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి, అందించిన సేవలపై తమ అభిప్రాయాలు, సూచనలు నమోదు చేయాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ప్రభుత్వ సేవల పనితీరును అంచనా వేయడమే కాకుండా, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం మండల పీజీఆర్ఎస్ కేంద్రాలు, మండల కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, హెల్ప్‌డెస్కులు, ఫిర్యాదు కౌంటర్లు, నోటీస్ బోర్డులు తదితర ప్రజా ప్రదేశాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. వల్లూరు మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సేవలపై తమ విలువైన అభిప్రాయాలను నమోదు చేసి, ప్రజా సేవల నాణ్యత పెంపునకు సహకరించాలని కోరారు.

# బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిద్దాం: జేసీ ప్రభాకర్ రెడ్డి




తాడిపత్రి తాడిపత్రి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకును అధికారులు, సిబ్బంది, ప్రజలందరూ కలిసి అభివృద్ధి పథంలో నడిపించాలని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం సీబీ రోడ్డులోని టౌన్ బ్యాంకు ఆవరణలో నిర్వహించిన 104వ మహాజన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు ప్రగతి, ఆర్థిక పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై సభ్యులతో చర్చించారు.ప్రస్తుతం బ్యాంకులో రూ.27 కోట్ల డిపాజిట్లు ఉండగా, రూ.18 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇచ్చిన రుణాలను నిర్లక్ష్యం చేయకుండా సమర్థవంతంగా వసూలు చేస్తే బ్యాంకు మరింత బలోపేతమై అభివృద్ధి చెందుతుందని సూచించారు.గతంలో బ్యాంకు ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండేదని, అధికారులు, డైరెక్టర్లు, ప్రజల సహకారంతో తిరిగి గాడిలో పడిందని పేర్కొన్నారు. చిరు వ్యాపారులు, గృహ అవసరాల కోసం రుణాలు అందిస్తూ, వాటి రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.బ్యాంకు అభివృద్ధిని ప్రతి ఒక్కరూ తమ సొంత బాధ్యతగా భావించి పనిచేస్తే సంస్థ ఆదర్శ బ్యాంకుగా ఎదుగుతుందని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది మరియు సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ పరామర్శించిన ఎమ్మెల్యే

తాడపత్రి తాడిపత్రి పట్టణం భగత్ సింగ్ నగర్ చెందిన మాజీ



కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చినాడు తెలుసుకోవడంతో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. గత కొన్ని రోజులుగా మోకాళ్ళనొప్పితో బాధపడుతుండే వారిని రెండు రోజుల క్రితం హైదరాబాదులో కి వెళ్లి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ ఆదేశాల మేరకు శస్త్ర చికిత్స చేయించుకొని తిరిగి శనివారం తాడిపత్రికి రావడంతో ఆయన్ని పరామర్శించడానికి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి తన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని ఉండాలని పలు సూచనలు సలహాలు సూచించారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మల్లికార్జునను పరామర్శించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు విజ్జి ,షేక్షావలి, రంగనాథ్ రెడ్డి, విజయ్ కుమార్ నాయకులు నరేందర్ నాయుడు హరినాథ్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు

# కూర్మ రాజు పేటలో వరద పాయసం

సాలూరు, :- ఖరీఫ్ సీజన్ ప్రారంభమై, వరి నారు పోసిన రైతులు వర్షాలు కురవక ఆకాశం వైపు ఆశగా చూస్తుండగా మండలంలోని కూర్మ రాజు పేట రైతులు తమ పూర్వీకుల నుండి వస్తున్న వింత ఆచారాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించారు. ఆదివారం ఉదయం పై గ్రామం సమీపంలో ఉన్న చిన్న పాటి కొండ పైకి వెళ్లి వరద పాయసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. వర్షాలు సక్రమంగా కురవాలంటూ కూర్మరాజుపేట చెందిన మగవాళ్ళు కొండ పైకి వెళ్లి ప్రత్యేక పూజలు చేసారు. ముందుగా పాయసం వండి భగవంతుడికి నైవేద్యం సమర్పించారు. అలాగే కోడిని బలి ఇచ్చారు. తదుపరి అంతా వరుసగా భోజనం కోసం కూర్చున్నట్లుగా కూర్చుంటే వారి ముందు రాతి పై పాయసాన్ని వడ్డించగా అంతా మో కాళ్ళ పై వంగి నాలుకతో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేశ్ తో పాటు గ్రామ పెద్దలు సాలాపు కోటి తదితరులు రైతులకు అవసరమైన వర్షాలు కురిపించాలని వరుణ దేవుడుని ప్రార్థించారు.



# త్వరలో ఆప్కో ఎన్నికలు

## హిందూ దేవాలయాలలో ఘనంగా ఏకాదశి పండుగ వేడుకలు



చెన్నేకొత్తపల్లి,: శ్రీ సత్యసాయి జిల్లా లోని చెన్నేకొత్తపల్లి మండలం లోని హిందు దేవాలయా ల్లో అడివారం ఘనంగా ఏకాదశి పండుగను భక్తి శ్రద్ధలతో ప్రజలు నీ ర్వహించారు .పండుగను పురస్కించుకుని దేవాలయాలను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో, అలంక రించారు.ఉదయం 5గంటల నుండియే ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మండలంలోని చెన్నేకొత్తపల్లి లోని లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో , యర్రజిన్నాన్నగారిపల్లి గ్రామంలో కింద మీద వెళదివున్న లక్ష్మి నరసింహ దేవాలయంలో, అలాగే కనుమ వెంకటరవనస్వామి దేవాలయంలో, ఈ ఆలయ ములతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాలలో వెలసివున్న దేవాలయాలలో పూజలు నిర్వహించారు. యర్రజి న్నన్నగారిపల్లి లోనూ, చెన్నేకొత్తపల్లి లోను భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు.భక్తులు కుటుంబాల సమేతగా దేవాలయాలకు వెళ్లి పూజించి, దేవుని దీవెనలు ఆశీర్వాదాలు పొందారు.

## సానేవారి పల్లి గ్రామ దేవత చింతలకుంట గంగమ్మ కు వైభవంగా బోనాలు

### పట్టు సారె, గాజులు సమర్పించిన మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు గుత్తా కార్తిక్ నాయుడు

ముదిగుబ్బ :ముదిగుబ్బ మండలం లోని సానేవారిపల్లిలో చింతలకుంట గంగమ్మ బోనాల ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ జాతర కు తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గుత్తా కార్తీక్ నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని, గ్రామదేవత చింతలకుంట గంగమ్మ అమ్మవారి కి పట్టు వస్త్ర సారె, కుంకుమ, గాజులు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గంగమ్మ బోనాల జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం, చీర, సారె, కుంకుమ గాజులు సమర్పించడం ఇక్కడి



ఆనవాయితీ. గ్రామ ప్రజలు, మహిళలు, యువతియువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నైవేద్యంగా బెల్లం అన్నం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.సకాలంలో వర్షాలు కురుసి,రైతుల పొలాలు పచ్చగా కళకళలాడాలని,గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని అమ్మవారిని కోరుకున్నారు.ప్రతి కుటుంబం సిరిసంపదల తో, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు.సంప్రదాయ బోనాలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టు కున్నాయి.







రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

చేనేత సహకార సంఘ ఎన్నికలు జరుపుతాం

అర్హులందరికీ నేతన్న సేవలో...ఆర్థిక సాయం

నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన

ప్రగడ కోటయ్య స్ఫూర్తితో చేనేత రంగ అభివృద్ధి

చేనేతలకు ఎప్పుడూ సీఎం చంద్రబాబు

పాలన స్వర్ణయుగమే

చేనేతలను మోసగించిన జగన్

వైసీపీ కార్యకర్తలకు నేతన్న నేస్తం నిధులు :

మంత్రి సవిత మండిపాటు

చీరాలలో ఘనంగా ప్రగడ కోటయ్య రాష్ట్ర

జయంతి వేడుకలు

ప్రగడ కోటయ్య కుటుంబీకులకు ఘన సత్కారం

చీరాల/బాపట్ల, :

త్వరలో చేనేత సహకార సంఘాలతో పాటు ఆప్కో ఎన్నికలు కూడా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రకటించారు. అర్హులైన నేతన్నలందరికీ నేతన్న సేవలో పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందించను న్నామన్నారు. నేతన్నల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు పాలన ఎప్పుడూ చేనేతలకు స్వర్ణయుగమేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అనర్హులకు కూడా నేతన్న నేస్తం పేరుతో ఆర్థిక సాయమందించిందని విమర్శించారు.ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ... ఆయన చేనేత రంగానికి చేసిన సేవలను భావితరాలకు తెలియజేస్తోందన్నారు. చీరాలలోని పద్మశాలీ కల్యాణ మండపంలో ప్రగడ కోటయ్య రాష్ట్ర స్థాయి జయంతి వేడుకులను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు మంత్రి సవిత గుర్తు చేశారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ప్రగడ కోటయ్య తుది శ్వాస విడిచేవరకూ పోరాడారన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యునిగా చట్టసభల్లో చేనేతల వాణిని వినిపించార న్నారు. నాలుగు చేనేత సత్యాగ్రహాలను నిర్వహించిన పోరాట యోధుడనికొనియాడారు. ఆనాటి ప్రధాని జవహర్ నెహ్రూతో చీరాల స్పిన్నింగ్ మిల్లుకు శంకుస్థాపన చేయించారన్నారు. ప్రగడ కోటయ్య స్ఫూర్తితో అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన నారు. ప్రజాబంధు కోటయ్య సేవలను భావి తరాలకు తెలియ జేయాలన్న ఉద్దేశంతో ఆయన జయంతిని సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. చీరాలలో ప్రగడ కోటయ్య రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. చేనేతల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా కోటయ్య జయంతిని కూటమి ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని మంత్రి సవిత తెలిపారు.

లిత్వరలో ఆప్కో సహా చేనేత సహకార సంఘాల ఎన్నికలు....

రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తు న్నారన్ని మంత్రి సవిత తెలిపారు. చేనేత సహకార సంఘాల బలోపేతంపై ఆయన దృష్టి సారించారన్నారు. త్వరలోనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. తరవాత ఆప్కో ఎన్నికలు నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. చేనేత సహకార సంఘాలు బలోపేతమైతే నేతన్నలకు, కార్మికులకు ఎంతో మేలు కలుగు తుందన్నారు. చేనేత సహకార సంఘాల బకాయిలను సైతం చెల్లిస్తూ వస్తున్నామని తెలిపారు. రానున్న జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు కూడా చీరాలలోనే నిర్వహించే అవకాశముందని వెల్లడించారు.అమరావతిలో రూ.10 కోట్లతో ప్రగడ కోటయ్య స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

అర్హులందరికీ 'నేతన్న సేవలో...

చేనేతలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచని అని మంత్రి సవిత తెలిపారు. ఒకవైపు చేనేత రంగ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూనే, వ్యక్తిగతంగా నేతన్నలకు ఆర్థిక చేయూతని వ్వాలన్నది ఆయన సంకల్పమన్నారు. దీనిలో భాగంగానే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. చేనేతలకు పెన్షన్లు అమలుచేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబు దేనని మంత్రి సవిత గుర్తు చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నా మన్నారు. మగం నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తు న్నామన్నారు. వాటితో ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా ఏటా రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేసే నేతన్న సేవలో...పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. వచ్చే నెల ఏడో తేదీన జాయతీ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభిస్తు న్నామన్నారు. అర్హులైన నేతన్నలందరికీ వయస్సు సంబంధం లేకుండా నేతన్న సేవలో పథకాన్ని వర్తింప జేస్తామన్నారు.

చేనేతలకు జగన్ మోసం

ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... చ్ణనేతలకు తీవ్రంగా మోసగించారని మంత్రి సవిత మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం నేతన్న నేస్తం పథకాన్ని ఇష్టారాజ్యంగా అమలుచేసిందని విమర్శించారు. ఆనాటి టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేసి, కేవలం నేతన్న నేస్తం పథకం మాత్రమే అమలుచేసిందన్నారు. ఈ పథకం కింద అర్హులతో పాటు వైసీపీకి చెందిన ఫేక్ చేనేతలకు కూడా నేతన్న నేస్తం పథకం కింద ఆర్థిక సాయంతో పాటు పెన్షన్లు అందించిందన్నారు. సీఎంచంద్రబాబునాయుడు ఎప్పుడు కూడా చేనేతలకు స్వర్ణయుగమే నన్నారు. 2014-19లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా చేనేతలకు మేలు చేసేలా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేతలకు చేయూతగా నిలుస్తున్నామని తెలిపారు.

ప్రగడ కోటయ్య కుటుంబీలకు ఘన సత్కారం...

అంతకుముందు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా, ప్రజాబంధు ప్రగడ కోటయ్య విగ్రహానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రగడ కోటయ్య తనయుడు వెంకటశేషసయిన,కోడలు పద్మావతి, కుమార్తెను, అల్లుడిని, ఇతర కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. మంత్రి సవితను స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, చిలకలపూడి పాపారావు, పలువురు ప్రజా ప్రతినిధులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జి.ధనుంజయరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.





## నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు యోధుడు పముజుల దశరథరామయ్య మరణం బాధాకరం

**నెల్లూరు,జూలై 26** :ప్రజల సమస్యలపై పోరాడుతూ... కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం కామ్రేడ్,సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారు, ప్రజా ఉద్యమాల్లో మీరు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి అని తన ప్రకారం సానుభూతిని తెలియజేశారు.నెల్లూరు రూరల్ మండలం ఎంపీపీ గా, సుదీర్ఘ కాలం సౌత్ మోపూరు గ్రామ సర్పంచ్ గా మీ సేవలు అమూల్యం అని తెలిపారు.రాజకీయాల్లో సిద్ధాంతాలు వేరు కావచ్చు, కానీ ప్రజాసేవలో నిబద్ధత కలిగిన నాయకులను ప్రతి రాజకీయ పార్టీ గౌరవిస్తుంది. మీలాంటి వారి మార్గం మాకు ఆచరణీయం.. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున దశరథరామయ్య కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము అని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు

# కూటమి పాలనలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లకు డిమాండ్ ఏర్పడింది

**విద్యా సంస్థల్లో రాజకీయాలు లేకుండా చేసిన నాయకుడు నారా లోకేష్**

**కురుగుంట కస్తూర్బా కళాశాల నూతన భవనాల ప్రారంభోత్స వంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రూ.1.60కోట్ల నిధులతో జూనియర్ కళాశాల నూతన భవనాల నిర్మాణం**

**కస్తూరిబా కళాశాలకు 50వేల విరాళం**

**తల్లికి వందనంపై ప్రతి తల్లి సంతోషం వ్యక్తం చేస్తోందన్న సునీత**

అనంతపురం :కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరేందుకు విద్యార్థులు పోటీ పడే పరిస్థితి వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామ సమీపంలో కస్తూరీబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కళాశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. 1కోటి 60లక్షల ఏ.డబ్ల్యు.పి నిధులతో నిర్మించిన కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం తరగతి గదులు, టాయిలెట్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ లాబ్ ను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కస్తూర్బా పాఠశాలలో అభివృద్ధి పనులకు 50వేల రూపాయలు విరాళం అందించారు. ఆ తర్వాత కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 5గురుకుల జూనియర్ కళాశాలల్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. అంతేకాకుండా అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఈ కళాశాలల్లో చేరెందుకు విపరీతమైన పోటీ ఉందని అన్నారు. తమ వద్దకు వచ్చి ఫలానా కళాశాల, పాఠశాలలో చేరేందుకు సిఫార్సు చేయమని అడిగే పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తీసుకొచ్చిన మార్పులు అని అన్నారు. గతంలో పిల్లల చదువుకునే పుస్తకాలు, చివరికి బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నాడని విమర్శలు చేశారు. అందుకే అలాంటి వాటికి తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వంటి గొప్ప వారి పేర్లతో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో కంటే నాణ్యమైన విద్యా కిట్లు అందజేస్తున్నారన్నారు. విద్యా సంస్థల్లో ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అందుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈరోజు ఏ విద్యార్థి ఇంట చూసిన సంతోషం కనిపిస్తోందని ఏ తల్లిని అడిగినా ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రూ. 1. 70కోట్లతో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో, రూ. 2. 50 కోట్లతో కస్తూరీబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా ప్రతి విద్యా సంస్థలకు సోలార్ ఏర్పాటు చేశారని వేడి నీరు అందుతోందన్నారు. మరోవైపు పాఠశాలల్లో దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేసినప్పుడు విద్యార్థులు కూడా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





# గర్భం దాల్చిన 10వ తరగతి విద్యార్థిని..

**అఘాయిత్యానికి పాల్పడిన ఇద్దరు భార్యలు, ఇద్దరు పిల్లలు ఉన్న 39 ఏళ్ల వ్యక్తి**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలిక తల్లిదండ్రులు**

**ఒకరిపై కేసు నమోదు : సీఐ బోయ శేఖర్**

గోరంట్ల, : గోరంట్ల మండలంలో పదో తరగతి చదువుతున్న ఓ మైనర్ విద్యార్థిని గర్భం దాల్చిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఇప్పటికే ఇద్దరు భార్యలు, పిల్లలు ఉన్న వ్యక్తి వల్లే ఈ పరిస్థితి వచ్చిందని బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేశారు ,ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు, పూర్తి వివరాల్లోకెళ్తే..గోరంట్ల పంచాయితీ పరిధి లోని ఓ గ్రామానికి చెందిన పదో తరగతి చదువు తున్న మైనర్ విద్యార్థిని గర్భం దాల్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువు తున్న ఈ విద్యార్థిని గా సమాచారం,బాధిత విద్యార్థి తల్లి ఫిర్యాదు ఫిర్యాదు మేరకు, అదే గ్రామానికి చెందిన ఇప్పటికే ఇద్దరు భార్యలు, ఇద్దరు పిల్లలు ఉన్న బాబు (39)వ్యక్తి బాలిక గర్భం దాల్చడానికి కారణమయ్యాడని ఆరోపించారు. బాలికకు హిందూపురంలో వైద్య చికిత్సలు, పరీక్షలు నిర్వహించిన అనంతరం గోరంట్ల పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది.తల్లి ఫిర్యాదు మేరకు బాబు ( 39) పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు.

# ప్రధానమంత్రి గారితో విక్సిత్ వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రాం ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం యువత

అనంతపురం, భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, ఆధ్వర్యంలో జరిగిన విక్సిత్ వైబ్రంట్ విలేజ్ కార్యక్రమంలో పాల్గొన్న యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆన్లైన్ ద్వారా చర్చలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో అనంతపురం కలెక్టర్ ఆఫీస్ నందు ఎన్.ఐ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా తరుపున 20 మంది యువత పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం సూపర్ వైజర్ జి.శ్రీనివాసులు, మై భారత్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, అన్సెట్ మేనేజర్ సి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, జయమారుతి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి ఆన్లైన్లో పాల్గొన్న యువతతో ప్రధానమంత్రి ముచ్చటించి, యువత సరిహద్దు గ్రామాలలో వారు పొందిన అనుభూతిని అడిగి తెలుసుకున్నారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అభినంద నలు తెలియజేసి మై భారత్ ఆధ్వర్యంలో జరిగే ఇలాంటి కార్యక్రమం లో యువత ఇంకా పెద్ద ఎత్తున పాల్గొనాలి అని పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ లో జరిగిన విక్సిత్ వైబ్రంట్ విలేజ్ కార్యక్రమం లో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించిన మైత్రి అనే అమ్మాయికి ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేసారు, ఈ కార్యక్రమంలో వాలంటీర్లు బి.అంబరీష్, బి.రాము, సాయి కార్తిక్, మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.



# రాజ్యాధికారం కోసం యాదవుల సమిష్టి కృషి అవసరం

**కడప, జూలై 26** రాష్ట్రంలో యాదవ సమాజం రాజ్యాధికారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత యాదవ మహా సంఘం పిలుపునిచ్చింది. కడప నగరంలోని పాత రిమ్స్ లో గల బీసీ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన యాదవ మహాసభలో పలువురు వక్తలు ప్రసంగించారు. రాష్ట్రంలో రాజ్యాధికారం ఉంటే తప్ప యాదవ సమాజం అభివృద్ధి జరగదని అన్నారు. యాదవులు బీసీ కులాల నన్నిటిని కలుపుకొని పోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో యాదవుల సంఖ్య అధికంగా ఉన్న జనాభా లెక్కల్లో ప్రభుత్వం ఎంత శాతం అన్న విషయాన్ని సక్రమంగా చూపడం లేదన్నారు. రాష్ట్రంలో యాదవ శాతం అధికంగానే ఉన్నట్లు జరగనున్న స్థానిక ఎన్నికల్లో బీసీ అందరినీ కలుపుకొని బలీయమైన పోరాటం చేయాలని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పదవులు పొందేందుకు యాదవులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అధికారం ఉంటే తప్ప ఏమి చేయలేం అనే పరిస్థితిని అందరూ తెలుసుకోవాని చెప్పారు. రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్న రాజ్యాధికారానికి మాత్రం చాలా దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహా సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లాలో యాదవులందరూ సమిష్టి కృషి తో కలిసి పని చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

# ఎస్టీ మోర్చా తాడిమర్రి మండల అధ్యక్షునిగా గుజ్జల అఖిల్ ఎన్నిక

తాడిమర్రి :తాడిమర్రి మండల బిజెపి ఎస్టీ మోర్చా మండల అధ్యక్షునిగా మర్రిమా కులపల్లి గ్రామానికి చెందిన గుజ్జల అఖిల్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వైస్ ప్రెసిడెంట్ గా వెంకటేష్, సంజీవ్, నారాయణ, జనరల్ సెక్రెటరీగా వెంకటరమణ, సోమశేఖర్ లను ఎన్నుకొన్నారు, మర్రిమాకులపల్లి గ్రామంలో ఏకలవ్య జయంతి



వేడుకలను ఘనంగా నిర్వహించారు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు దేవ రామ్మోహన్ ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఎస్టి మోర్చా మండల కన్వీనర్ గుజ్జల అఖిల్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, వారు మాట్లాడుతూ ఆదివాసి సమాజ ఆత్మ గౌరానికి ప్రతీకంగా నిలిచిన మహావీరుడు ఏకలవ్య జయంతిని మండల పరిధిలోని మర్రిమాకలపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుభక్తికి అంకితభావానికి క్రమశిక్షణకు ఏకలవ్య చిరస్థాయిగా నిలిచిన ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించిన ఏకలవ్య జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అన్నారు, విద్యతోపాటు సంస్కారం క్రమశిక్షణ పెద్దలపట్ల గౌరవం సమాజ సేవ ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని విద్యా ఉపాధి అవకాశాలను మరింత విస్తరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పోతలయ్య మండల కిషన్ మోర్చా వెంకట్ నాయుడు ప్రధాన కార్యదర్శి రామాంజ నేయులు, నారాయణ స్వామి,అంజి,రహిత,ఆది, పాల్గొన్నారు.

# చిల్ల కొండయ్యపల్లి గ్రామంలో శ్రీ పోతలయ్య స్వామి పంచలోహ-- వెండి ప్రతిమ ఘన ఊరేగింపు



తాడిమర్రి మండల పరిధిలోని , చిల్ల కొండయ్యపల్లి గ్రామంలో గ్రామదైవమైన శ్రీ పోతలయ్య స్వామివారి పంచలోహం--వెండితో రూపొందించిన నూతన ప్రతిమను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపనకు సిద్ధం చేశారు. శనివారం రాత్రి స్వామివారికి సంప్రదాయబద్ధంగా దిష్టి బొట్టు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం సాయంత్రం స్వామివారి ప్రతిమను గ్రామంలోని అన్ని దేవాలయాల వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గ్రామమంతా భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు జై శ్రీ పోతలయ్య స్వామి నినాదాలతో గ్రామాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజల ఐకమత్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, గ్రామంలో ప్రశాంతత, సుభిక్షం, పంటల సమృద్ధి, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ మహోత్సవాన్ని గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు సంయుక్తంగా నిర్వహించి విజయవంతం చేశారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గోరంట్ల, :గోరంట్ల మండలం లోని కలగేరి గ్రామంలో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి లో



చోటు చేసుకుంది, సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు... మండలం లోని కలగేరి గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేసు కుంటున్న రమేష్ నాయక్ (38) అను వ్యక్తి కాపురం ఉంటున్న ఇంటిలో ఉరి వేసుకుని ఉండగా వెంటనే కనుగొని గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు, మృతుని భార్య అనితా బాయి ఫిర్యాదు మేరకు కడుపునొప్పి తాళలేక ఉరి వేసుకున్నట్లు ,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

# ఉరి వేసుకుని ఆత్మహత్యను పాల్పడిన పానీపూరి వ్యాపారి

గోరంట్ల, : గోరంట్ల పట్టణం లోని మసీదు సర్కిల్ లో పానీ పూరీ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న జోగేంద్ర సింగ్ అలియాస్ బబ్లూ (35) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి నట్లు



మృతుని భార్య రేఖారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రామచంద్ర తెలిపారు, ఉత్తర ప్రదేశ్ కు చెందిన జోగేంద్ర సింగ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గత 15 సంవత్సరాలుగా పానీపూరి వ్యాపారి గా జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు,రాత్రి వచ్చి భార్యతో గొడవపడి గది లోకి వెళ్ళి ఉరి వేసుకుని వేలాడు తుండగా వెంటనే చుట్టూ ప్రక్కలవారు వెంటనే ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు తెలిపారు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ ఐ రామచంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని భార్య రేఖారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టీఎన్ పాలెం బస్టాప్ వద్ద తీవ్రగాయాలతో యువకుడి గుర్తింపు



ముదిగుబ్బ, : ముదిగుబ్బ మండలం, టి ఎన్ పాలెం బస్ స్టాప్ వద్ద తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న యువకుడిని గుర్తించి స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా, తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితిలో ఉన్న అతనిని ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన సదరు యువకుడు మల్లేపల్లి పంచాయతీ ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించండి

గోరంట్ల :రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న ఏపిటెట్ జూన్ 2026 పరీక్షలు ఆగస్టు 5 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు నిర్వహించ బడుతున్నాయన్నారు, ఈ పరీక్షలకు రాష్ట్రం లోని ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వేలాది మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయ సిబ్బంది హాజరవుతున్నందున వీరందరికీ ఓ,డి (ఆన్ డ్యూటీ)సోకర్యం కల్పించాలని గోరంట్ల మండల ఏ పి టి ఎఫ్ 257 అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఈ.సుధాకర్ రెడ్డి,నాగేంద్ర, గౌరవాధ్యక్షులు రామచంద్రప్ప, జిల్లా నాయకులు ఆదినారాయణ, సుధాకర్, సూర్య నారాయణ రెడ్డి, తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తమ విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలనుపొందేందుకు ఈ పరీక్షలకు హా జరవుతు న్నారన్నారు.

# వైఎస్ షర్మిలా త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఇమామ్

అనంతపురం, ;ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షు రాలు వైఎస్ షర్మిలారెడ్డి శస్త్రచికిత్స విజయవంతం కావడం పై అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి ఆధ్వర్యంలో నగరంలోనీ పాతూరు నందు కుల, మతాలకు అతీతంగా వెలసిన శ్రీశ్రీ మాసుమా బీబీ, సారా బీబీ (ర) వారి పవిత్ర దర్గా నందు ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి మీడియాతో మాట్లాడుతూ మహా నేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ముద్దుల బిడ్డ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆ దేవుడి ఆశీస్సులతో మంచి ఆరోగ్యంతో త్వరగా కోలుకొని తిరిగి ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. వైఎస్సార్ ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కోట్ల మంది ప్రజల, అభిమానుల ప్రార్థనలు ఎప్పుడూ మీకు అండగా ఉంటాయి అని ఆయన అన్నారు. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేసుకునేంత వరకు ఏఐసీసీ, ఏపీసీసీ నేతృత్వంలో జిల్లా, నగర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా శక్తి వంచన లేకుండా పార్టీ కార్యక్ర మాలను ప్రజల్లో తీసుకొని వెళ్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహా రెడ్డి, కునుతురు షఫీ, యూసఫ్, హాజీ బషీర్ అహ్మద్, ఐవైసీ కిషోర్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాసులు, లోక నాథం, మహబూబ్ భాష , షఫీ, వలి, చేతన్, చరణ్, దాదు , రవి పాల్గొన్నారు.





# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను నియోగించుకోండి

జులై 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ

సోమవారం ఉదయం 9:00 నుండ

పిజిఆర్ఎస్ నిర్వహణ

రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో “మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100” అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం,:మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయిఎ.ఖజూ.స్ట్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాల యాలలో “మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100” అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు, జులై 27వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా



సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుంద న్నారు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజే యాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకో వాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకు రావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియుఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించారు.

# పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి




**అనంతపురము,** :ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయం తోఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణ కు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు.క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటు లో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు, క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ ష్ట్రజూం://జూస్త్రతీం.ఖజూ.స్త్రశీజ.అఅ/నశీఎవ/ు=+తీఅవఋఅఎవ ఖీవవసఋఎని కు చేరుతుందని అన్నారు, ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించు కోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు, ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయా ల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

ప్రజా ముద్ర
సోమవారం 27-07-2026

# పుట్టపర్తి పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు

## శ్రీ సత్యసాయి గ్లోబల్ మెడికల్ క్యాంప్ ప్రారంభం

పుట్టపర్తి, :గురుపౌర్ణిమ పవిత్ర సందర్భాన్ని పురస్క రించుకుని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి గ్లోబల్ మెడికల్ క్యాంప్ ఆదివారం ప్రశాంతి నిలయంలో ఘనంగా ప్రారంభమైంది ,శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్.జే. రత్నాకర్ ఈ సేవా శిబిరాన్ని ప్రారంభించారు,జూలై 26 నుండి 30 వరకు ఐదు రోజుల పాటు ప్రశాంతి నిలయం ఆశ్రమంలోని నార్త్-1 భవనంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటుంది, ఈ శిబిరంలో 70 మందికి పైగా వైద్యులు, 40 మంది పారామెడికల్ నిపుణులు, 80 మంది నాన్-మెడికల్ వాలంటీర్లు, అనుబంధ ఆరోగ్య నిపుణులు మరియు సేవాదళ్ సభ్యులు భారతదేశంతో పాటు విదేశాల నుంచి పాల్గొని సేవలంది స్తున్నారు.ప్రజలకు ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు), గుండె జబ్బులు (కార్డియాలజీ), జనరల్ మెడిసిన్, కంటి వైద్యం, స్త్రీల ఆరోగ్యం (గైనకాలజీ),దంత వైద్యం, మానసిక ఆరోగ్యం (సైకియాట్రీ), పిల్లల వైద్యం (పీడియాట్రిక్స్), పాదాల వైద్యం (పోడియాట్రీ) వంటి అనేక ప్రత్యేక వైద్య విభాగాల్లో ఉచిత పరీక్షలు, వైద్య సలహాలు మరియు చికిత్సలు అందించబడు తున్నాయన్నారు,అదనంగామధుమేహ పరీక్షలతో సహా అవసరమైన ల్యాబ్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నారు. అర్హులైన రోగులకు ఉచిత కళ్లద్దాలు మరియు చేతి కర్రలుకూడా పంపిణీ చేయనున్నారు.పుట్టపర్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అరుదైన ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.




# ఓబులేశ్వర స్వామి కొండల అభివృద్ధికి సహకారం అందించాలి

### ------ కొండపైకి పోటెత్తిన భక్తాదులు

పుట్టపర్తి,:పుట్టపర్తి మండల పరిధిలోని గోరంట్ల -ధర్మవరం ప్రధాన రహదారిలో జగరాజు పల్లి సమీపంలో గల ఓబులేశ్వర స్వామి కొండ అభివృద్ధికి, భక్తులు, సహకరించాలని ఓబులేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు కోరారు. ఎంతో పురాతనమైన ఓబులేశ్వర స్వామి కొండను, దర్శించుకునే వీలు లేక ఎంతోమంది కొండ క్రింద నుండే మొక్కులు తీర్చుకుని వెళ్లేవారని, ఎన్నో సంవత్సరాలుగా భక్తుల సౌకర్యం రహదారి ఏర్పాటు చేసి, స్వామిని దర్శించుకోవడానికి భక్తుల సౌకర్యార్థం కొండ పైన, క్రింది భాగాన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వీటికి ఎంతో మంది దాతలు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇందులో భాగంగా శని ఆదివారాల్లో తొలి ఏకాదశి ,ద్వాదశి ఉత్సవాలు కొండపై ఘనంగా నిర్వహించారు. తొలుత మంగళ వాయిద్యాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని జగరాజు పల్లి, గ్రామానికి చెందిన రఘురామిరెడ్డి నిర్వహించారు. పుట్టపర్తి మండల ప్రజలే కాక , గోరంట్ల, కొత్తచెరువు బుక్కపట్నం, మండలాల లోని వివిధ గ్రామాల భక్తులు, కొండపైకి పోటెత్తారు. కొండపై మొక్కులు తీర్చుకున్నారు.కొండపైకి రహదారి మరమ్మత్తులను గత రెండు రోజుల క్రితమే జాతీయ రహదారి గుత్తేదారు భాస్కర్ రెడ్డి తన సొంత నిధులతో రహదారి మరమ్మతులను చేసి రహదారి ఏర్పాటు చేయడంతో వాహనాలు సులువుగా కొండపైకి వెళ్లాయి. ఓబులేశ్వర స్వామి కమిటీ సభ్యుడైన జనార్ధన్ రెడ్డి గతంలో 3.5 లక్షలతో తాగునీటి పైప్ లైన్ కొండపైకి ఏర్పాటు చేయగా, దానికి సపోర్ట్ దిమ్మలను త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.అంతే కాక కొండ దిగువ భాగాన ఏర్పాటు చేసిన కళ్యాణమండపం లో గాయత్రి మిల్క్ డైరీ వ్యవస్థాపకులు శ్రీనివాస్ రెడ్డి నిత్యానంద రెడ్డి సహాయ సహకారాలతో మంటపానికి రెండు లక్షల40 వేల తో గ్రానైట్ ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. పెద్ద కమ్మవారి పల్లికి చెందిన గూడూరు ఓబులమ్మ లక్ష, రూపాయలు విలువచేసే రాతి దీప స్తంభాన్ని చెక్కించి కొండపైకి చేర్చారు. ఏకాదశి ,ద్వాదశి రెండు పర్వదినాలలో కొండపై ఓబులేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులకు కొండ క్రింద భాగాన కళ్యాణ మండపంలో ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ అభివృద్ధికి పలువురు భక్తాదులు ముందుకు రావడంతో ప్రతి ఏడాది ఓబు లేసుని కొండ అభివృద్ధి జరుగుతోందని, భక్తులు,తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబులేశ్వర స్వామి సేవ సమితి అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, కార్య నిర్వహణ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, గౌరవాధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి , కోశాధికారి ఉమాపతి యాదవ్, గుంతపల్లి రంగారెడ్డి , కొత్తపల్లి జయరాం రెడ్డి, గూడూరు శంకర్ , చిన్నయ్య, జగదీష్, రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, ఆనంద్, శ్రీరాములు, ఓబులేష్, తో పాటు వేలాదిమంది భక్తుడు పాల్గొన్నారు.

# ప్రగడ కోటయ్య స్ఫూర్తితో 'చేనేత' అభివృద్ధి

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

పొన్నూరు/గుంటూరు,:చేనేత సూరీడు ప్రగడ కోటయ్య స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి సవిత ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, చేనేత రంగ అభివృద్ధికి ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. నేతన్నలు, చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన తుది శ్వాస విడిచిపెట్టే వరకూ కృషి చేశారన్నారు. చేనేత సత్యగ్రహ ఉద్యమాలు చేసిన ఘనత ఆయన సొంతమన్నారు. ప్రగడ కోటయ్య సేవలు భవి తరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా జీవో జారీచేశారన్నారు. ప్రజాబంధు కోటయ్య స్ఫూర్తితో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నేతన్నలకు ఆర్థిక మేలు కలిగేలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామని, రాష్ట్ర వ్యాప్తంగా చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జి.ధనుంజయరావు, పలువురు చేనేత సంఘాల ప్రతినిధులు, నేతన్నలు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రధానమంత్రితో శ్రీ సత్య సాయి జిల్లా యువత ఆన్‌లైన్ ఇంటరాక్షన్

### ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో ' వికస్త్ వైబ్రంట్ విలేజ్

### పాల్గొన్న డిఆర్ఓ కొండయ్య

పుట్టపర్తి, :కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని 'మై భారత్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ వైబ్రంట్ విలేజ్' కార్య క్రమంలో పాల్గొన్న దేశవ్యాప్త యువతతో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆన్‌లైన్ ద్వారా శనివారం ప్రత్యేకంగా ముచ్చ టించారు.శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాకు చెందిన 30 మంది యువతీ




యువకులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరిహద్దు గ్రామాల్లో యువతకు ఎదురైన అనుభవాలు, అక్కడ



నేర్చుకున్న అంశాలు, జీవన విధానం గురించి ప్రధాని అడిగి తెలుసుకున్నారు. యువతలో సేవాభావం, దేశభక్తి పెరగాలని, దేశాభి వృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇటీవల ఉత్తరాఖండ్‌లో జరిగిన 'వికసిత్ వైబ్రంట్ విలేజ్' వర్క్‌షాప్‌లో జిల్లా తరఫున ప్రతిభ చాటిన మైత్రి అనే యువతిని జిల్లా రెవెన్యూ అధికారి (డి ఆర్ ఓ) కొండయ్య ప్రత్యేకంగా అభినందించారు,
ఈ కార్యక్రమంలో మై భారత్ కడప జిల్లా యువ అధికారి దీపక్ జేమ్స్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి కిషోర్, కలెక్టరేట్ సిబ్బంది మరియు పలువురు యువకులు పాల్గొన్నారు.

# డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం విజయ వంతం చేయండి

### మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి

గోరంట్ల:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ రేపటి నుండి చేపట్టిన డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్ టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, 5 మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్,6 మ్యాన్ కమిటీ సభ్యులు, గిరిధర్ గౌడ్, కూరమాల జయరాం, పాలసముద్రం, గౌనివారిపల్లి, సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చరువు చంద్ర, రవిమోహన్, మాజీ జడ్పీటీసీ సుబ్బారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్,మాజీ వార్డు మెంబర్, నాగరాజు, కక్కలరఘునాథ్ రెడ్డి, మేధావి సంగం అధ్యక్షులు, నరసింహాప్ప, జనసేన కావేరి, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జ్ లు, స్టోర్ డీలర్స్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



ప్రజా ముద్ర

సోమవారం 27-07-2026

## ఘనంగా శ్రీ ప్రగడ కోటయ్య 111వ జయంతి ఉత్సవాలు




పుట్టపర్తి, :శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీ ప్రగడ కోటయ్య 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్‌ఓ కొండయ్య,ఆర్డీఓ సువర్ణ, డిఆర్డిఎ పిడి నరసయ్య, చేనేత సహాయ సంచాలకులు బి. రామకృష్ణ,డిటిఓ నాగరాజు రావు తదిత




అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.స్వాతంత్ర్య సమర యోధుడిగా, చేనేత రంగాభివృద్ధికి మరియు నేత కార్మికుల సంక్షేమానికి ప్రగడ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని డిఆర్‌ఓ కొనియాడారు. చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన జాతీయ అవార్డు గ్రహీత శ్రీ నాగరాజుతో పాటు చౌడప్ప,మార్కండేయ,అల్లాబక్ష్, దాసరి శ్రీనివాసులు లను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, చేనేత సంఘాల ప్రతి నిధులు, నేత కళాకారులు పాల్గొని ప్రగడ కోటయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రభుత్వ పథకాల అమలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి

### టిడిపి మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ నాయుడు



ముదిగుబ్బ, లేపాక్షి టైమ్స్:ముదిగుబ్బ మండల కేంద్రంలోని స్థానిక వాసవి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ బి ఎల్ ఏ లు మరియు కార్యకర్తల తో ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తుమ్మల మనోహర్ నాయుడు సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జూలై 27 నుంచి సుమారు 45 రోజులపాటు డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం సమన్వయంతో ప్రజల శ్రేయస్సు పై సాగుతున్న తీరును వివరిస్తూ బలంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం, తల్లికి వందనం, శ్రీ శక్తి ఉచిత బస్సుల వంటి పథకాల లబ్దిని అడిగి తెలుసుకోవడం ద్వారా ప్రజల్లోకి పార్టీ ని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలపవచ్చని తెలిపారు.

## టీఎన్ పాలెం బస్టాప్ వద్ద తీవ్రగాయాలతో యువకుడి గుర్తింపు

ముదిగుబ్బ, : ముదిగుబ్బ మండలం, టి ఎన్ పాలెం బస్ స్టాప్ వద్ద తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న యువకుడిని గుర్తించి స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా, తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితిలో ఉన్న అతనిని ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన సదరు యువకుడు మల్లేపల్లి పంచాయతీ ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రన్ అండ్ రైడ్ కార్యక్రమంలో పాల్గొన్న గోరంట్ల నుండి 1,680 మంది సత్య సాయి భక్తులు

గోరంట్ల, : పుట్టపర్తిలో నిర్వహించిన రన్ అండ్ రైడ్ కార్యక్రమంలో గోరంట్ల మండలం నుండి మొత్తం 1,680 మంది విద్యార్థులు, యువత, మహిళలు, సేవాదళ్ సభ్యులు మరియు వివిధ గ్రామాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా మహిళా కోఆర్డినేటర్ డా. విజయ వెంకట శివారెడ్డి నాయకత్వంలో అత్యంత క్రమశిక్షణతో నిర్వహించారు, గోరంట్ల మండలంలోని అన్ని గ్రామాల నుండి పాల్గొన్న వారిని సమన్వయం చేయడంలో గోరంట్ల కన్వీనర్ సుబ్బారాయుడు విశేష కృషి చేశారు. ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత, సేవాభావం మరియు ఐక్యతను పెంపొందిం చేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల నుండి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. గోరంట్ల మండల ప్రజల భాగస్వామ్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా డా. విజయ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన గోరంట్ల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు, పాఠశాలల యాజ మాన్యాలకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సేవాదళ్ సభ్యులకు, మహిళా విభాగ సభ్యులకు, స్వచ్ఛంద సేవకులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.








## నేడు 27 న రెవిన్యూ భవన్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి, :శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందనిప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత వేదికకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోరారు, ఈ నెల 27న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనెశీయుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ



నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసు కోవచ్చున్నారు, అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. రేవెన్యు భవన్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పని సరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులను ఉరిస్తున్న మబ్బులు

### ట్యాంకర్లుతో తడుపుతున్న వరి నారు మడులు

### వర్షాలు లేక మండల రైతులు ఆవేదన

పాచిపెంట, జూలై 26:- మండలంలో వర్షాలు లేక రైతులు అల్లాడిపోతున్నారు.ఆకాశం లో మబ్బులు రైతులును రోజూ ఊరిస్తున్నాయి. వర్షాలు పడకపోవడం రైతులు ఆ వరుణ దేవుణ్ణి కరుణిచావా... వరుణ దేవా అంటూ ప్రార్థిస్తున్నారు. ఐనా కురవడం లేదని ఆదివారం నాడు గ్రామ దేవతలకు వారాలు పండగలు చేస్తున్నారు. పాచిపెంట మండలంలో 60 శాతం వరకు వర్షాధారము పైనే ఆధారపడే భూములు ఉన్నాయి.ఆ భూముల్లో వరి,మొక్కజొన్న,పత్తి పంటలు పండిస్తున్నారు. నెలరోజుల నుంచి వర్షాలు లేక వరి నారు మళ్ళు ఎండిపోతున్నాయి. వరి నారు చనిపోకుండా బ్రతికించడానికి ట్యాంకర్లతో నీరు తీసుకువచ్చి తడుపుతున్నారు. కొన్ని విత్తనాలు తడి లేక మొలకెత్త లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నారుమడులు సాగు కోసం రైతులు లక్షల లాది రూపాయలు ఖర్చు చేసి సాగు చేస్తున్నారు. దుక్కులు దున్ని ఖరీఫ్ నాటికి నారుమల్లు అందుతాయనేది రైతన్నఆశ. వర్షాలు లేక ఖర్చుపెట్టిన లక్షల రూపాయలు వృధాగా పోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. పాచిపెంట పెద్ద గెడ్డ జలాశయం ద్వారా సుమారు 4000 ఎకరాలు సాగు చేస్తున్నారు. మిగతా ఎనిమిది వేల ఎకరాలు పైగా మిగతా మండలాల రైతులు సాగు చేసుకుంటున్నారు. పెద్ద గెడ్డ జలాశయం ద్వారా గురువు నాయుడుపేట, పాంచాలి,మోసూరు, విశ్వనాధపురం, పనుకువలస,కర్రివలస తదితర గ్రామాల రైతులు లబ్ధి పొందుతున్నారు. మిగతా పాచిపెంట, కేసలి,కొటికి పెంట, పద్మాపురం,మిర్తి వలస, కొత్తవలస,గొట్టూరు, కోనవలస, కర్రివలస గ్రామాల్లో కొంతమంది రైతులు జలాశయం ద్వారా వారికి నీరు అందడం లేదు. అటువంటి రైతులు వర్షాలు పై ఆధారపడవలసి వస్తుంది. వరి సాగు చేస్తున్న రైతులు పడుతున్న కష్టాలు వర్ణాతీతం. వర్షాలు పడకపోతే ఈ ఏడాది జీవనం కష్టమేనని ఆవేదన చెందుతున్నారు.గత ఏడాది వర్షాలు ఎక్కువ కావడంతో పంటలు బాగా పండాయి. ఈ ఏడాది ఇంతవరకు వర్షాలు లేక రైతులు భయంతో పంటలు పండిస్తున్నారు. పల్లం పంటలు పక్కన పెడితే మెట్టు పంటలకు కూడా వర్షాలు చాలక పత్తి, మొక్కజొన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుణుడు కరుణిస్తే కానీ పంటలు పండవని రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా మరో వారం రోజుల్లో గా వర్షాలు పడకపోతే వరి నారుమల్లు పూర్తిగా దెబ్బతింటాయని, పత్తి మొక్కజొన్న మెట్టు పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.





Edited, Printed And Published Owned By K. Naresh Kumar, Flat No: 309/2, Krishna Plaza, Khairatabad, Hyderabad-50004. TELANGANA STATE, Website: www. prajamudra.Com, Email:mudranewstelugu@gmail.com, cell: 9573800809